RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు


చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 గురువారం28 నవంబర్2024

Digital Edition

## ఏపీలో రాజ్యసభ రేసులో వీరే...



మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు రాజ్యసభ స్థానాలు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి దక్కనున్నాయి. ఈ మూడు స్థానాలకు ఈసీ నవంబర్ 26న షెడ్యూల్ ను ప్రకటించింది.బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్యలు తమ పదవులకు రాజీనామాలు చేయడంతో ఈ మూడు స్థానాలకు ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఈ మూడు స్థానాల్లో రెండు స్థానాలకు నాలుగేళ్ల పదవి కాలం ఉంది. ఒక్క స్థానానికి రెండేళ్లు మాత్రమే కాలపరిమితి ఉంది.తెలుగుదేశం పార్టీ నుంచి రాజ్యసభ రేసులో పలువురు నాయకులు ఉన్నారు. మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు పేరు ఈ రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. మాజీ ఎంపీ గల్లా జయదేవ్, సానా సతీష్ ల పేర్లు కూడా టీడీపీ నుంచి ప్రధానంగా విన్పిస్తున్నాయి. బీజేపీతో టీడీపీ సంబంధాలు పునరుద్ధరణలో కంభంపాటి రామ్మోహన్ రావు కీలకంగా వ్యవహరించారని...ఆయనకు ఎంపీ పదవి దక్కే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాల్లో సాగుతోంది.గతంలో కూడా ఆయనకు ఎంపీ పదవి ఇస్తారని ప్రచారం సాగింది. అయితే సామాజిక సమీకరణాలతో ఆయన ఈ చాన్స్ మిస్సయ్యారు. వరుసగా రెండుసార్లు గుంటూరు నుంచి ప్రాతినిథ్యం వహించిన గల్లా జయదేవ్ రాజ్యసభ రేసులో ఉన్నారు. కాకినాడ జిల్లాకు చెందిన టీడీపీ నాయకులు సానా సతీష్ పేరు కూడా రాజ్యసభ రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. జనసేన నుంచి నాగబాబు పేరు ప్రధానంగా వినిపిస్తోంది. బీజేపీ నుంచి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు కూడా రాజ్యసభ రేసులో ప్రధానంగా వినిపిస్తోంది.



## ప్రధాని మోదీతో ముగిసిన పవన్ భేటీ

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో దాదాపు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో ఏపీకి సంబంధించి పలు కీలక అంశాలపై ప్రధాని మోదీతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్చించినట్లు తెలుస్తుంది.డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. తొలిసారి ఢిల్లీలో ప్రధానితో పవన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టి అనంతరం ఇప్పటికే పవన్ ఓసారి ఢిల్లీ పర్యటనకు వచ్చిన విషయం విధితమే. ఇక ప్రధాని మోదీతో భేటీకి ముందు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌తో సైతం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. పవన్ వెంట ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఉదయ శ్రీనివాస్‌లు ఉన్నారు. ఇక పార్లమెంట్ భవనంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి.. పవన్‌ను కలిశారుపవన్ కల్యాణ్ మూడో రోజు ఢిల్లీ పర్యటన నేడు కొనసాగుతుంది. ఇక పవన్ కల్యాణ... తన పర్యటనలో భాగంగా మంగళవారం పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, పథకాలకు సంబంధించిన అంశాలు చర్చించారు. అలాగే ఉప రాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్‌తో సైతం పవన్ భేటీ అయ్యారు.



## నేను భయపడే రకం కాదు

మన సాక్షి గొంతుక డెస్క్ నేను ఏదో ట్వీట్ పెట్టాను. ఎవరి గురించో పోస్ట్ రాశాను. అయితే వాళ్ళకు కాకుండా ఎవరో థర్డ్ పార్టీకి ఇప్పుడు మనోభావాలు దెబ్బతిన్నాయంట...అసలు దీనికి ఏమైనా అర్థం ఉందా అంటూ ఆర్జీవీ కౌంటర్ అటాక్ చేశారు.తనమీద పెట్టిన కేసులకు తానేమీ భయపడడం లేదని చెప్పారు. ఏడాది కింద పెట్టిన ట్వీట్స్కు ఇప్పుడు మనోభావాలు దెబ్బ తినడం ఏంటని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు.నా కేసే ఇప్పుడు అర్జంట్ అయిపోయింది..దేశంలో మర్డర్లు, మానభంగాల మీద ఏళ్ళకు ఏళ్ళు కేసులు నడిపిస్తారు. నా ఈ ట్వీట్ కు మాత్రం వెంటనే కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారంటూ మండిపడ్డారు ఆర్జీవీ. అసలు మనోభావాలకు ఈ కేసులు, సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం తాను ఓ సినిమా షూటింగ్లో ఉన్నానని...అక్కడి నుంచి వచ్చేస్తే నిర్మాతకు నష్టం అని చెప్పారు. అందుకే తాను విచారణకు హాజరుకాలేకపోతున్నాని అన్నారు.

## నూతన రేషన్ కార్డులపై డిప్యూటి సీఎం కీలక ప్రకటన

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఇటీవల జరిగిన ఉప ఎన్నిక, ఆయా రాష్ట్రాల ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ మెజార్టీ సీట్లను సాధించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.తాజాగా ఆయన చిట్ చాట్ లో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. కేరళ, ఝార్కండ్ లో మెజారిటీ సాధించిందని తెలిపారు. మహారాష్ట్రలో కూడా పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందని పేర్కొన్నారు. కేరళ వయనాడ్ లో అత్యధిక మెజార్టీతో ప్రియాంక గాంధీ గెలిచారని పేర్కొన్నారు. దేశంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలని అనుకుంటున్నారని పేర్కొన్నారు.



## అదానీని జైల్లో వేయాల్సిందే:

మన సాక్షి గొంతుక డెస్క్పార్లమెంటు శీతాకాల సమావేశాలు బుధవారం తిరిగి ప్రారంభం కాగా మళ్లీ అదానీ వ్యవహారం తెరపైకి వచ్చింది. ఆయనపై అమెరికాలో నమోదైన కేసుల వ్యవహారంపై చర్చలు జరపాలని విపక్షాలు డిమాండ్ చేయడంలో ఉభయ సభల్లో అంతరాయం ఏర్పడింది.దీనిపై చర్చించాలని కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. దీంతో లోక్సభ ప్రారంభమైన కాసేపటికే మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. రాజ్యసభను కూడా ఛైర్మన్ జగదీప్ ధన?డ్ 11.30 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత ఉభయ సభలు ప్రారంభమైనప్పటికీ మళ్లీ గందరగోళం నెలకొంది. పరిస్థితులు కంట్రోల్ కాకపోవడంతో సమావేశాలు మళ్లీ రేపటికి వాయిదా పడ్డాయి.పార్లమెంటు సమావేశాల్లో భాగంగా విపక్ష నేత రాహుల్ గాంధీ మీడియాతో పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. అదానీని అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు. కేవలం చిన్న ఆరోపణలు వస్తేనే ఎంతోమందిని అరెస్టు చేస్తున్నారని.. వేల కోట్ల రూపాయల స్కామ్ వ్యవహారంలో అదానీని జైల్లో పెట్టాల్సిందేనని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం ఆయనను పదే పదే రక్షిస్తోందంటూ విమర్శలు గుప్పించారు.మరోవైపు రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కూడా కౌంటర్ ఇచ్చింది. జార్జి సోరోస్ స్క్రిప్ట్ ఇక్కడ అమలు చేస్తున్నారని బదులిచ్చింది. ప్రముఖ బిలియనీర్ అయిన జార్జ్ సోరోస్, రాక్ఫెల్లర్స్ బ్రదర్స్వంటి వారితో నడుస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్.. పరిశోధనాత్మక కథనాలు అందిస్తుంటోంది. గతంలో కూడా అదానీ గ్రూప్పై ఓ సంచలన కథనం వెలువరించింది



మన సాక్షి గొంతుక

గురువారం28 నవంబర్2024

# కమ్యూనిస్టు సీనియర్ నాయకుడు మృతి

## సంతాపం తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవంబర్ 27 మన సాక్షి గొంతుక



ఆత్మకూరు(ఎం)మండలం కూరెల్ల గ్రామం సీనియర్ కమ్యూనిస్టు నాయకులు మారుపాక ఉప్పలయ్య భౌతిక కాయానికి ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు,పార్టీ సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఉప్పలయ్య ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మృతి చెందారు,వారి అంత్యక్రియ కార్యక్రమాలలో జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొన్నారు వారి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు,ఉప్పలయ్య చిన్ననాటి నుండి కమ్యూనిస్టు పార్టీలో సభ్యునిగా చేరి నాటి వరకు కూడా పార్టీలో కొనసాగుతున్నారు ఆ గ్రామంలో నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో ప్రముఖ పాత్ర పోషించారు అన్నారు,పార్టీ కోసం అమరుడు ఉప్పలయ్య త్యాగాలు ఆదర్శాలను తీసుకెళ్లాలని సమసమాజ నిర్మాణం కోసం కార్యకర్తలను కృషి చేయాలని అన్నారు, ఇప్పటివరకు వాళ్ల కుమారుడు కూడా పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,ఏషాల అశోక్, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,నాయకులు మారుపాక అంజయ్య, సోమనబోయిన నరసింహ, భాష బోయిన జగన్నయ్య, పసునూరి నారాయణ,బత్తిని లింగయ్య,మరుపల్లి రాములు,మారుపాక సాయిలు,నిమ్మనగోటి మల్లయ్య,మారుపాక జ్ఞానేశ్వర్,నార్కట్పల్లి ఉప్పలయ్య,మారుపాక లోకేష్, మరుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు,

# దీక్షా దివస్ ను విజయవంతం చేయండి

## నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి.కోటిరెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతి నిధి నాగార్జున సాగర్ నియోజకవర్గం







నాగార్జున సాగర్ నియోజకవర్గం నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి,మరియు నారాయణపేట జిల్లా నాయకులు కార్యకర్తల తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ, నారాయణపేట జిల్లా భాద్యులు ఎంసీ కోటిరెడ్డి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల 29 న జరిగే దీక్షా దివస్ ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు

# ఫాతిమా నగర్ ఆడోరేషన్ సొసైటీ వారి

## ఆధ్వర్యంలో సురక్షిత మంచి నీటి ప్లాంట్ ప్రారంభోత్సవం

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిది





ఫాతిమా నగర్ ఆడోరేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మానోస్ యూనిదాస్ ఆర్థిక సహాయంతో మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో బుధవారం ఫ్లోరైడ్ రహిత మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించిన స్పెన్ దేశానికి చెందిన రోషియ్, అల్బట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్లోరైడ్ రహిత నీరు త్రాగడం వలన వ్యాధులు దరిచేరవాన్నారు.ప్రతి ఒక్కరూ మంచి నీటి ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సంస్థ డైరెక్టర్ ప్రీతి, మదర్ అనీష్,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్ దీప్తి,వేలంగాని,సంస్థ ప్రతినిధులు మద్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి,రమేష్, మౌనిక,రూపా, జమున,స్వరూప,గ్రామ పెద్దలు,నాయకులు ఆనంద రెడ్డి,మహిపాల్ రెడ్డి,లక్ష్మణ చారి, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.




# బాలబాలికలు పూర్తిగావిద్యపైనేదృష్టిసారించాలి

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి -తప్పుడు మార్గాలను ఎంచుకొని

## తల్లిదండ్రులకు తలవంతులు తీసుకురావద్దు

## సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి






మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:

ప్రధానమంత్రి బాల్యవివాహ ముక్త భారత్ అనే పిలుపు మేరకు బుధవారం స్థానిక ఆశ్రిత బాలికల జూనియర్ కాలేజీ లో ఇబ్రహీంపట్నం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి హాజరైనారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి శంకర శ్రీదేవి,ఇబ్రహీంపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నరెడ్ల అంజన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ధనంజయ గౌడ్ మాట్లాడుతూ.. బాల్య వివాహ చట్టం గురించి వివరించారు. మైనర్ బాలబాలికల వివాహం చట్ట వ్యతిరేకమని, చెల్లుబాటు కాదని అలాగే అందుకు ప్రోత్సహించిన తల్లితండ్రులకు, ఇతర వ్యక్తులకు రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఉంటుందని తెలిపారు. అలాగే బాలబాలికలు పూర్తిగా విద్యాపైనే దృష్టిసారించి, ఉన్నంతంగా ఎదుగాలని తప్పుడు మార్గాలు ఎంచుకుని తల్లి తండ్రులకు తలవంపులు తీసుకురావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ రవి కుమార్ న్యాయవాడ సంఘం ఉపాధ్యక్షులు ఆకుల రమేష్, న్యాయవాది దాసరి శ్రీనివాస్, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

### సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మరణం:

# కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

## సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాన్మరణం చెందడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ, విద్యార్థి ఉద్యమం నుండి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ప్రజా సేవకు అంకితమై పనిచేసిన పోటు ప్రసాద్‌ను కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని పేర్కొన్నారు.“జీవితంలో పుట్టుక, మరణం సహజమైనవి, కానీ ప్రజల కోసం బ్రతకడం, ప్రజల కోసం ఆలోచించడం ఒక విప్లవకారుడికే సాధ్యం” అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు, కార్మికులు, రైతుల కోసం నిరంతరం సేవలందిస్తూ కమ్యూనిస్టు ఉద్యమానికి పోటు ప్రసాద్ ఎనలేని శక్తినిచ్చారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు నాయకుల త్యాగస్ఫూర్తి ఇప్పటికీ పార్టీ కార్యకర్తలను నిరంతరం ప్రజల కోసం పనిచేయడానికి ప్రేరేపిస్తున్నదని వివరించారు.నివాళులు అర్పించిన వారు:సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ఓ. యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు టి. రామకృష్ణ, ఆర్. యాదగిరి, బి. జంగయ్య, మండల కార్యదర్శి నర్రగిరి దత్తు నాయక్, కే. చందు యాదవ్, టి. నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్యపు ప్రభు, ఆఫీస్ కార్యదర్శి సత్యనారాయణ నరసింహ, తదితరులు.

### తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ కమిటీ ఆధ్వర్యంలో

## నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా నంద్యాల ఎలీషా రావు ఎన్నికఅయ్యారు

మన సాక్షి గొంతుక ప్రతి నిధి నల్గొండ జిల్లా







తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ అధ్యక్షులు బొజ్జ పీటర్ జనరల్ సెక్రెటరీ కందుల దిలీప్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ పేర్ల జాన్ మార్క్ ట్రెజరర్ స్వాతి స్టేట్ బాడీ సమక్షంలో తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ పీటర్ చేతుల మీదుగా నల్గొండ జిల్లా.క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులుగా నంద్యాల ఎలీషా రావు ని నియామక పత్రమును అందజేసి నియమించడం జరిగింది.ఈ సందర్భంలో ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్షులు నంద్యాల ఎలీషా రావు మాట్లాడుతూ క్రైస్తవ సమాజానికి కావలసిన హక్కుల విషయంలో సామాజిక ఆర్థిక ఉద్యోగ విషయాలలో క్రిస్టియన్ మైనార్టీ క్రైస్తవులపై జరుగుతున్న దాడుల విషయంలో ప్రజా ప్రతినిధులతో ప్రభుత్వ అధికారులతో మాట్లాడిఅన్ని వర్గాల ప్రజలు సంతోషంతో ఉండాలని కోరుకుంటూ చట్టపరంగా న్యాయపరంగా క్రైస్తవ సమాజం పక్షాన నిలబడి మాట్లాడుతానని ప్రమాణ పూర్వకంగా తెలియజేస్తున్నాను.నల్గొండ జిల్లా అధ్యక్షులుగా నంద్యాల ఎలీషా రావు ఉపాధ్యక్షులు గడుసు రవికుమార్ జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి ప్రభాకర్ జాయింట్ సెక్రెటరీ గురుపాటి అననీయ పాల్ రాజ్ అదనపు వైస్ ప్రెసిడెంట్లు బొజ్జ రాజు, నక్క ఇమ్మానియేల్ రాజ్ అదనపు కోశాధికారి పుచ్చకాయల ప్రభుపాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుకడియం కృపాకర్, నాగిళ్ల దానియేలు రాజు, లంక ఎలీషా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ దొరగొడ్ల మోజెస్ పాల్, వాసిపాక మార్క్ వీరందరూ ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున నల్గొండ జిల్లా కమిటీకి ఎన్నిక చేయబడ్డారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

## వేతనాల కోసం 28,29 తేదీలలో రెండు రోజుల ధర్నాలు

## సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచాల

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన 10 నెలల బిల్లులు, 5నెలల వేతనాలు, గుడ్ల పైసలు 5 నెలలు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయూ) సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ డిమాండ్ చేశారు. నెలల తరబడి బిల్లులు, వేతనాలు ఇవ్వకపోతే ఎలా వంట చేసి పెట్టాలని ఆవేదన వ్యక్తంచేశారు. అప్పులు చేసి వండి పెడుతున్న భోజనం బిల్లులే ఇవ్వకపోవడంతో అప్పులు చేసి పెట్టి ఇబ్బందుల పాలవుతుంటే ఇప్పుడు జావ కాసి పోయాలని వత్తిడి తెస్తున్నారని అన్నారు. అదనంగా జావ కాయడానికి బిల్లులు ఇస్తేనే కాసిపోస్తారని చెప్పారు.పెండింగ్లో ఉన్న బిల్లులు వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 28,29 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 16,17 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమం లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# యాచారంమండలం ఎమ్మార్పీఎస్‌నూతనకమిటీ

## మండల అధ్యక్షులు మూలి మహేష్ , కార్యదర్శి కందుకూరి కొండల్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: యాచారం



మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని బుధవారం యాచారం మండల కేంద్రములోని డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ల బాబు మాదిగ హాజరై నూతన కమిటీ వేశారు. యాచారం మండల అధ్యక్షులుగా మూలి మహేష్ అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, ఉపాధ్యక్షులు మంద లింగం,ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్ ,కార్యదర్శులు కొమ్ము విక్రం ,సహాయ కార్యదర్శి మస్కు శ్రీనివాస్ లను ఎనుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం బలోపేతానికి కృషి చేస్తూ మా సాయశక్తుల ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బండిమీది కృష్ణ, చింతుల సాయిలు, బోడ ముత్యాలు, కొండాపురం యాదగిరి, చిన్నోళ్ల యాదయ్య, నల్లవెల్లి జంగయ్య ,కంబాలపల్లి సాయిలు, మూలి వెంకటయ్య, మస్కు యాదగిరి, తొొట్ల బాలరాజ్ ,శంకర్, మస్కు మహేష్, కంబాలపల్లి తరుణ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన

## పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

## యాచారం ఎంఈఓ కార్యాలయంలో

## వినతిపత్రం అందజేత

## సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: యాచారం



మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు ఇవ్వాలని, వీటిపై ఈ నెల 28,29 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహిస్తున్నామని బుధవారం యాచారం ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథక యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, పద్మ మధ్యాహ్నం భోజనం కార్మికులు అంశమ్మ, నరసమ్మ, లక్ష్మమ్మ, నాగమ్మ, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల ముక్తి భారత కార్యక్రమం, ఆశ్రిత ఎన్జిఓ ఆధ్వర్యంలో

## అవగాహన సమావేశం శంషాబాద్ జూనియర్ కళాశాలలో







మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా "బాల్య వివాహాల ముక్తి భారత" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ఉద్యమం బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి ఉంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఆర్షిత ఎన్జీవో ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.పోలీసు అధికారుల సందేశం:బాల్య వివాహాలు నేరమని, ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు షీ టీమ్, ఎన్జీవోలు, లేదా కాల్స్ సెంటర్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు.బాల్య వివాహాలు జరిపే వారు లేదా ప్రోత్సహించే వారికి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కళాశాల ప్రిన్సిపల్ సందేశంవిద్యార్థులు చదువులో దృష్టి సారించి మంచి ఉద్యోగాలు సాధించి తమ జీవితాలను సాఫల్యవంతంగా మార్చుకోవాలని ప్రేరేపించారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో మంచి భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని సూచించారు. ఎన్జీవో ప్రతినిధి రాధిక సందేశం:విద్యార్థులు తమ జీవన సమస్యలు తల్లిదండ్రులతో పంచుకోవాలని, మంచి బంధాన్ని నిలుపుకోవాలని అన్నారు.బాల్య వివాహాలు ఆరోగ్య సమస్యలు, చదువుకు విఘాతం, ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తాయని వివరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రేమతో వారికి మంచి విద్య, భవిష్యత్తు కోసం ప్రోత్సాహం కల్పించాలని కోరారు.కార్యక్రమ ఉద్దేశ్యం:ఈ కార్యక్రమం ద్వారా బాల్య వివాహాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించి, విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను చైతన్యవంతులను చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రభుత్వం ఆదేశాలు:బాల్య వివాహాల నివారణకు కఠిన చట్టాలు అమల్లోకి తెచ్చి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.విద్యార్థులకు పిలుపుబాల్య వివాహాల సమాచారం తెలిసినప్పుడు వెంటనే అధికారులకు తెలియజేయాలి.బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక నష్టాలను సమాజానికి వివరించాలి.ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు స్థానిక సంస్థల ప్రతినిధుల మధ్య మంచి చైతన్యాన్ని కలిగించి, బాల్య వివాహాల నిర్మూలన కోసం ముందడుగు వేసింది.

# సమాచార హక్కు చట్టంపై ప్రభుత్వం భరోసా కల్పించాలి

మన సాక్షి గొంతుక న్యూస్/హైదరాబాద్:



సమాచార హక్కుచట్టంపై ప్రభుత్వం సామాన్య ప్రజలకు భరోసా కల్పించాలని బత్తుల మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాల క్రమేణ ఆర్టీఐ యాక్ట్ చట్టం అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ యంత్రాంగం సమాచారాన్ని వెల్లడించని కారణం,సక్రమంగా జరగాల్సిన పనులు అడ్డదారిలో జరుగుతున్నాయని ఆరోపించారు.ప్రభుత్వ పాలనలో పారదర్శకత అధికార యంత్రాంగంలో జవాబుదారి తనంతో ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల కాలంలో సమాచారం ఇవ్వాలని కోరారు.ఆయా శాఖల పౌరసమాచార అధికారులతో జిల్లా కేంద్రంగా కమిషన్ కోర్టును ఏర్పాటుచేసి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా కేసుల విచారణ ప్రక్రియ నిర్వహించి దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు గంగా ప్రియ రెడ్డి,లక్ష్మి ప్రియ యాదగిరి గౌడ్,వి.దయాకర్ రెడ్డి,జి.కుమార్ యాదవ్, లగ్గొని శ్రీనివాస్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట బాల్య వివాహలపై అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ

మన సాక్షి గొంతుక/మల్యాల ప్రతినిధి



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం బాల్య వివాహలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి,21 సంవత్సరాలు నిండిన అబ్బాయిలు మాత్రమే వివాహానికి అర్హులు. అంత కంటే తక్కువ వయస్సుల వారికి వివాహం చేయకూడదన్నారు. అలా చేసిన చట్ట రీత్యా నేరం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


# యాచారం మండలం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ

## మండల అధ్యక్షులు మూలి మహేష్ , కార్యదర్శి కందుకూరి కొండల్

మన సాక్షి గొంతుక ప్రతినిధి: యాచారం




మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని బుధవారం యాచారం మండల కేంద్రములోని డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ల బాబు మాదిగ హాజరై నూతన కమిటీ వేశారు. యాచారం మండల అధ్యక్షులుగా మూలి మహేష్ అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, ఉపాధ్యక్షులు మంద లింగం,ప్రధాన కార్యదర్శి కందుకూరి కొండల్ ,కార్యదర్శులు కొమ్ము విక్రం ,సహాయ కార్యదర్శి మస్కు శ్రీనివాస్ లను ఎనుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పదవి బాధ్యతలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం బలోపేతానికి కృషి చేస్తూ మా సాయశక్తుల ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బండిమీది కృష్ణ, చింతుల సాయిలు, బోడ ముత్యాలు, కొండాపురం యాదగిరి, చిన్నోళ్ల యాదయ్య, నల్లవెల్లి జంగయ్య ,కంబాలపల్లి సాయిలు, మూలి వెంకటయ్య, మస్కు యాదగిరి, తొొట్ల బాలరాజ్ ,శంకర్, మస్కు మహేష్, కంబాలపల్లి తరుణ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహాసభ మహబూబ్నగర్ జిల్లా సర్వసభ్య సమావేశం

## బీసీలు స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా చాటాలి
## బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాన పాటి ప్రదీప్ కుమార్

మన సాక్షి గొంతుక :షాద్ నగర్:
మహబూబ్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీ రామాలయంలో నిర్వహించిన ఈ బీసీ మహాసభ సర్వసభ్య సమావేశంలో బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముఖ్యాంశాలు:1. బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్:బీసీల సంక్షేమం బీసీల సంఘటితమవడం ద్వారా సాధ్యమని, కులవృత్తులను ప్రభుత్వం ప్రోత్సహించి కాపాడాలని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని, రాజకీయ రంగంలో బీసీలకు బలమైన పునాది వేయాలని సూచించారు. 2. బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్:తెలంగాణలో 126 బీసీ కులాలు కలిసికట్టుగా ముందుకు వస్తేనే తమ హక్కులను సాధించవచ్చని అన్నారు. రాజకీయ నాయకులు బీసీలను ఓటు బ్యాంకు అని మాత్రమే చూస్తున్నారని, కానీ వారి అభివృద్ధి కోసం పెద్దగా కృషి చేయడంలేదని విమర్శించారు. కులవృత్తులు పక్కకు పడిపోతున్నాయి, వాటి పునరుజ్జీవనానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా కమిటీ ఎన్నికలు:ఈ సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా: కుమ్మరి రామచంద్రయ్యప్రధాన కార్యదర్శిగా: దేవరకద్ర జనార్ధన్ బోయఉపాధ్యక్షులుగా: శివసాగర్, ఆంజనేయులుకార్యదర్శి: కూర రాజలింగం, ఉప్పల శ్రీనివాసులు, రమేష్సంయుక్త కార్యదర్శులుగా: సుబ్రహ్మణ్యం, గణేష్కోశాధికారి: నీలి విష్ణుకార్యనిర్వాహక కార్యదర్శులు: ప్రకాష్ గౌడ్, కళ్యాణి అంబదాస్ఇతర వ్యాఖ్యలు:వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, బీసీ నాయకులు పార్టీలలో ఎదిగినా, బీసీల అభివృద్ధికి పెద్దగా కృషి చేయడంలేదని విమర్శించారు. వారు బీసీలకు నిజంగా సేవ చేసే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలని సూచించారు.పాల్గొన్న వారు:ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు శ్రీధర్ వర్మ, సిద్దీరామప్ప, సతీష్ బోయ, బ్రహ్మయ్య, అంబదాస్, పెంటయ్య యాదవ్, ప్రకాష్ చారు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం బీసీ ప్రజల సంక్షేమం కోసం సమగ్ర దిశగా చర్యలు తీసుకునే దిశగా ఒక కీలకమైన అడుగు అవుతుందని పాల్గొనేవారు అభిప్రాయపడ్డారు.




# టిటిడి మాజీ సభ్యుడిని కలిసిన మరకత శివాలయ ఆల్

## ఇండియా చైర్మన్ దయాకర్ స్వామి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి
యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్, టిటిడి మాజీ సభ్యుడు కే శివకుమార్ ని బుధవారం మరకత శివాలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో కే శివకుమార్ అందించబోయే స్వామికి స్వచ్ఛమైన నెయ్యితో తయారు చేసే లడ్డూల, నిత్యం అందించే కైంకర్యం ప్రజెంటేషన్ ను ఆయన దయాకర్ స్వామి చేతుల మీదుగా అందుకని తిరుమల బయలుదేరుతున్నారు. శివుని ఆశీస్సులతో కే శివ కుమార్ సంకల్పం నెరవేరుతుందని దయాకర్ స్వామి తెలిపారు.



# ఫిల్టర్ బెడ్ ద్వారాశుభ్రమైన మంచి నీటిని అందించాలి

## జనగామలో జరుగుతున్న వాటర్ ప్లాంట్ వ్యాపారాన్ని అరికట్టాలి
## సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:
ఫిల్టర్ బెడ్ ద్వారా శుభ్రమైన మంచి నీటిని అందించి,జనగామ పట్టణంలో జరుగుతున్న వాటర్ ప్లాంట్ వ్యాపారాన్ని అరికట్టాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని చీటకోడూర్ రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్ ను సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా మోకు కనకా రెడ్డి మాట్లాడారు.జనగామ పట్టణంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తు,నాణ్యత ప్రమాణాలు పాటించని ప్రైవేటు వాటర్ ప్లాంట్ల మీద ఆధారపడి పట్టణ ప్రజలు ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు.రానున్న రోజులలో శుద్ధమైనటువంటి నీరు అందించకుంటే విషయాన్ని ప్రజల ముందు పెట్టి సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి,సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్,సభ్యులు ఎండి అజారుద్దీన్, కళ్యాణం లింగం,బాల్నే వెంకట మల్లయ్య,పందిళ్ళ కళ్యాణి,పల్లెర్ల లలిత,పాముకుంట్ల చందు,శాఖ కార్యదర్శిలు బూడిది అంజమ్మ,ఆడెపు రామ్ మల్లయ్య,గంగరబోయిన మల్లేష్,ధరావత్ మహేందర్,సిద్ధిరాల ఉపేందర్,ఎండి మున్నీర్ తదితరులు పాల్గొన్నారు.



# డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

## సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన
## కల్పించాలిరాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకరపల్లి:
శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. డీసీపీకి నార్సింగి ఏసీపీ రమణ గౌడ్, సీఐ శ్రీనివాస్ గౌడ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. డిసిపి స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డు లను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిసిపి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. క్రైమ్ ఎస్ఐ సత్యనారాయణ, పోలీసులు పాల్గొన్నారు.




# రైతు విజయోత్సవ సభను విజయవంతం చేద్దాం

మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి
కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి
పాపన్నపేట: ఈనెల 29,30 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులను, రైతులను కోరారు. బుధవారం కొత్తపల్లి సొసైటీ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, రైతులకు పెద్దపీట వేస్తూ బాసటగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందన్నారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన మిగతా రైతుల రుణమాఫీ త్వరలో మాఫీ అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్లోనే 72,000 కోట్లు కేటాయించి ఇటు తెలంగాణ, అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో వ్యవసాయానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం నిలిచిందన్నారు.గత యాసంగిలో రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని ఆ తర్వాత పంటకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత డిసెంబర్లో రైతు భరోసా కొనసాగుతుందన్నారు. ఉగాది నుంచి రేషన్ లో సన్నబియ్యం ఇస్తామని మంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర రైతాంగంపై ప్రత్యేక దృష్టి సాధిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మహబూబ్నగర్ రైతు విజయోత్సవ సభకు మెదక్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్ మోల్ సబ్, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ గౌడ్, సందీప్ , ముజీభ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాలతోనే ఆధ్యాత్మిక శోభ

## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
## మొగిలిగిద్ద శ్రీ ఆంజనేయస్వామి నూతన దేంవాలయంలో అన్నదానం
## పూజాది కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

మన సాక్షి గొంతుక /షాద్ నగర్
మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి సమాజంలో ఆలయాలతోనే ఆధ్యాత్మిక శోభ ప్రసరిస్తుందని అన్నారు. ఫరూక్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.బుధవారం జరిగిన పూజా కార్యక్రమాల్లో నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవాలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకలుగా నిలుస్తాయని, వీటి ద్వారా సమాజంలో శాంతి మరియు సౌహార్దం విస్తరిస్తుందని చెప్పారు.టిఆర్ఎస్ యువ నాయకుడు గుట్ట రాజు నేతృత్వంలో అన్నదాన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు అన్నదానం నిర్వహించాలని ఎమ్మెల్సీ నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.గ్రామస్తులు నవీన్ కుమార్ రెడ్డిని ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో అహర్నిశలు కృషి చేస్తున్నందుకు అభినందించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు నవీన్ కుమార్ రెడ్డి మరియు ఇతర ప్రముఖులను ఘనంగా సన్మానించారు.ఆలయాలు గ్రామాలకు ఆధ్యాత్మిక శక్తిని అందిస్తున్నాయని, ఈ దేవాలయం భక్తుల విశ్వాసానికి ముఖ్యమైన కేంద్రమవుతుందని నిర్వాహకులు అన్నారు.ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు సమాజానికి సేవాతత్వాన్ని చాటిచెప్పే ఒక ముఖ్యమైన సందర్భంగా నిలిచింది.





# వన దుర్గ భవాని సన్నిధి లో

## అమ్మవారి చేతిలోని శంఖం ఆకారంలో దీపాలంకరణ

మానసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి





ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు కార్తీక మాసం పురస్కరించుకొని ప్రదోషకాలం పూజ అనంతరం మరియు దీపారాధన మరియు ఆకాశ దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ అర్చకులు పార్థివశర్మ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై,కొవ్వొత్తుల

## ర్యాలీ - అశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డు పోచమ్మ బస్తి లో అశ్రిత ఎన్జీవో రాధిక ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం




కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో పెద్ద సంఖ్యలో మహిళలు, విద్యార్థులు, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.యువ నాయకులు తోకల మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మురళీకృష్ణ మాట్లాడుతూబాల్య వివాహాలు ఆరోగ్యపరమైన సమస్యలు, విద్యా




అడ్డంకులు, మరియు భవిష్యత్తు అభివృద్ధికి అడ్డుతగిలే అంశాలు అని అన్నారు.బాల్య వివాహాల బదులుగా, పిల్లలకు ఉన్నత విద్యలు అందించడం ద్వారా వారి భవిష్యత్తు మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఉన్నత విద్యలు చదువుకున్న పిల్లలు స్వతంత్రంగా నిలబడగలరని, సమాజంలో గౌరవనీయ స్థానాన్ని సంపాదించగలరని తెలియజేశారు.ఎన్జీవో రాధిక మాట్లాడుతూ భారత ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలన కోసం కఠిన చట్టాలు అమలు చేస్తున్నదని తెలిపారు."బాల్య వివాహాల ముక్తి భారత్" కార్యక్రమం దేశాన్ని బాల్య వివాహాల నుండి విముక్తం చేయడమే లక్ష్యంగా ప్రారంభించబడిందని తెలిపారు.బాల్య వివాహాలు ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, మరియు పిల్లల వ్యక్తిత్వానికి పెద్ద అడ్డంకిగా మారతాయని,ఈ ర్యాలీ ద్వారా,సమాజంలో బాల్య వివాహాల ప్రమాదాలు గురించి అవగాహన కల్పించడం.పిల్లలకు చదువు మరియు శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం.ప్రభుత్వ చర్యలు మరియు చట్టాల గురించి ప్రజలకు సమాచారం అందించడం.మహిళలు మాట్లాడుతూ,బాల్య వివాహాలు పిల్లల జీవితాన్ని నాశనం చేస్తాయని అన్నారు.వారి హక్కులను పరిరక్షించడం, మరియు చదువు కోసం అవకాశం ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా, స్థానిక ప్రజలలో చైతన్యం కలిగించి, సమాజాన్ని బాల్య వివాహాల నిర్మూలన దిశగా ప్రేరేపించడంలో ముఖ్య పాత్ర పోషించింది.

# కొండగట్టు అంజన్న ను

## దర్శించుకున్న జనగామ

## జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి డి. రవీందర్ శర్మ

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

మల్యాల మండలం కొండగట్టు అంజన్న ను బుధవారం జిల్లా జడ్జి దంపతులు శ్రీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహా మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు.ఆలయ పర్యవేక్షకులు గుండి హరిహరి నాథ్ శాలువతో సత్కరించి లడ్డు ప్రసాదం అందజేశారు.ఆయన వెంట ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ మరియు ఏ ఎస్ ఐ రమణారెడ్డి,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల్లో ధాన్యం దోపిడిని అరికట్టాలి

## ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలి

## రైతులను ఇబ్బంది పెడుతున్న మిల్లర్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

## (ఎన్.హెచ్ఆర్.సి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుండ్ర కుమార్ యాదవ్

మన సాక్షి గొంతుక న్యూస్/భూపాలపల్లి టౌన్:



ఆరుగాలం శ్రమించి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన వరి ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు అమ్మకానికి పోతే మిల్లర్లు ధాన్యంలో కటింగ్ ల పేరిట రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్ఆర్.సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ అన్నారు.వారు మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెడుతున్న మిల్లర్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరిస్తూ రైతులను దగా చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలాన్నారు.కొంతమంది అవినీతి అధికారుల అండదండలతోటే మిల్లర్ల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని,దేశానికి వెన్నెముక ఆయిన అన్నదాతలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని లీగల్ గా మిల్లులపై చర్యలు తీసుకునే విధంగా పోరాటం చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు.ఈ విషయంలో జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్ఆర్.సి)తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో మిల్లర్ల బాగోతాలను బహిర్గతం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి కార్యచరణను రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు.ఇప్పటికే చాలా సమాచారం సేకరించామని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,జిల్లా కలెక్టర్లు,సివిల్ సప్లై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని,ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బూర ముక్తేశ్వర్, జిల్లా ప్రచార కార్యదర్శి శిల్పాక నరేష్, పట్టణ అధ్యక్షులు ఇప్పకాయల రాధాకృష్ణ, రేగొండ మండల అధ్యక్షులు నాంపల్లి వినయ్,ఘనపూర్ మండల అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు విజయోత్సవ సభను విజయవంతం చేద్దాం.

## కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి.

మన సాక్షి గొంతుక న్యూస్ (పాపన్నపేట)




ఈనెల 29,30 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ లు ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులను, రైతులను కోరారు. బుధవారం కొత్తపల్లి సొసైటీ హాలు లో ఏర్పాటుచేట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, రైతులకు పెద్దపీట వేస్తూ బాసటగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందన్నారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన మిగతా రైతుల రుణమాఫీ త్వరలో మాఫీ అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి బడ్జెట్లోనే 72,000 కోట్లు కేటాయించి ఇటు తెలంగాణ, అటు ఉసాయానికి అత్యధిక బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వల చేయడం జరిగిందని ఆ తర్వాత పంటకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత డిసెంబర్లో రైతు భరోసా కొనసాగుతుందన్నారు. ఉగాది నుంచి రేషన్ లో సన్నబియ్యం ఇస్తామని మంత్రి ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మహబూబ్నగర్ రైతు విజయోత్సవ సభకు మెదక్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,సీనికిసాన్ సెల్ అధ్యక్షడు శ్రీకాంత్ రెడ్డి,మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్ సబ్,నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి,రమేష్ గౌడ్,సందీప్,ముజీభ్,యాదగిరి తదితరులు ఉన్నారు.

# బాలయేసు పాఠశాలపై కలెక్టరేట్లో ఫిర్యాదు

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ



దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు ప్రైవేట్పాఠశాలపై జనగామ కలెక్టరేట్లో ఎస్ఎఫ్ఐనాయకులుబుధవారఫిర్యాదుచేశారు.పాఠశాలలఅధికఫీజులునియంత్రించాలని,పాఠశాలలోని 9 బస్సులకుఅటెండెంట్లను నియమించాలని, విద్యాహక్కుచట్టం ప్రకారం కనీస మౌలిక వసతులు కల్పించాలనిఫిర్యాదులో పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిధర్మబిక్షం,జిల్లా ఉపాధ్యక్షురాలు సుమ,తదితరులుపాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ పై అధికారులు

## దృష్టి సారించి,విస్తృత తనిఖీలు చేయాలి

నాణ్యత,శుభ్రత లేని నాసిరకం పదార్థాలు పాడైన కూరగాయలతో వంటలు రాష్ట్రంలో చాలా చోట్ల కలుషిత ఆహారం తిని అస్వస్థత గురవుతున్న విద్యార్థులుపాఠశాలలో ప్రిన్సిపాళ్లను,హాస్టల్లో వార్డెన్ లనువిద్యార్థుల ఆహార భద్రతపై బాధ్యులను చేయాలి

ఎన్ హెచ్ ఆర్ సి నారాయణపేట జిల్లా అధ్యక్షులు గౌని నాగేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి

మన సాక్షి గొంతుక న్యూస్ నారాయణపేట (ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా):



పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం అమలులో మరియు గురుకులాలు,హాస్టళ్లలో విద్యార్థుల ఆహార భద్రతపై తనిఖీ అధికారులు దృష్టి సారించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్ఆర్.సి)నారాయణపేట జిల్లా అధ్యక్షులు గౌని నాగేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సర్కారు ఆధీనంలో నడిచే హాస్టళు ్ళ,గురుకులాలలో ఆహార భద్రతను పట్టించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని,ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్పత్రుల పాలవుతున్నారని ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ మధ్యకాలంలో నారాయణపేట జిల్లా మాగనూరు బడిలో మధ్యాహ్న భోజనం వికటించి రెండుసార్లు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయంపై పూర్తి విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అపరిశుభ్ర వాతావరణంలో నాసిరకం పదార్థాలు,పాడైన కూరగాయలతో వంటలు చేయడం వల్లే ఇలాంటి సంఘటనలు ఉద్భవిస్తున్నాయని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.హాస్టళ్ళు,గురుకులాలు, మరియు పాఠశాలలో పెట్టే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన విషయాలపై జిల్లా కలెక్టర్లు తరచుగా తనిఖీ చేయాలనే ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ వారు సక్రమంగా తనిఖీ చేయలేకపోవడం వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని ఆయన అన్నారు.నిజానికి హాస్టల్లు,గురుకులాలలో పెట్టే ఆహారాన్ని వార్డెన్లు,ప్రిన్సిపాల్ లు ముందుగా తిని రుచి చూసిన తరువాతే విద్యార్థులకు వడ్డించాలి అలాగే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రుచి చూసి విద్యార్థులకు పెట్టించాలి కానీ ఇలాంటి తనిఖీలు ఎక్కడ జరగడం లేదని ఆయన అన్నారు.విద్యార్థులకు నాణ్యత, శుభ్రత లేని ఆహార పదార్థాలను అందిస్తున్న యాజమాన్యాలపై ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి హేమ సుందర్,జిల్లా ఉపాధ్యక్షులు మల్లెపల్లి సువర్ణ,మమ్మద్ మైనుద్దీన్,సంయుక్త కార్యదర్శి మసి పవన్,ప్రచార కార్యదర్శి కుర్వ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో గిరి ప్రదక్షిణ దారి కోసం భూమి పూజ

## చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి

మల్యాల మండలం కొండగట్టుపై బుధవారం గిరి ప్రదిక్షిణ కోసం బొజ్జ పోతన్న గుడి దగ్గర నుండి రోడ్డు నిర్మాణం కోసం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, రాంలింగారెడ్డి,శంకర్ గౌడ్, సతీష్ రెడ్డి, తిరుపతి,నర్సయ్య, రాజేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి

### కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్

మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి







పాపన్నపేట హెడ్ కానిస్టేబుల్ వీరప్ప అనారోగ్యంతో బుధవారం ఉదయం మరణించారు.కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల సంబంధిత ఇన్ఫెక్షన్ తో హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన వీరప్ప కి ఇన్ఫెక్షన్ పెరిగిపోవడంతో చికిత్స పొందుతూ మరణించారు.ఆయన కుటుంబాన్ని మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,డిఎస్పి ప్రసన్నకుమార్,ఇంటెలిజెన్సీ అడిషనల్ ఎస్పీ విశ్వప్రసాద్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి లు పరామర్శించారు. పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్పీ ఉదయ్ కుమార్ మృతికి గల కారణాలను కుమారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కుటుంబానికి ఖర్చులు నిమిత్తం శాఖ పరమైన నగదును భార్య బుజ్జమ్మకి అందజేశారు.వీరప్ప కీ ఇద్దరు కుమారులు,కూతురు ఉన్నారు.పెద్ద కుమారుడు నరేష్ పోలీస్ బెటాలియన్ లో విధులు నిర్వర్తిస్తుండగా,చిన్న కుమారుడు ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగిగా ఉన్నాడు.వీరప్ప కు జానపద కళలు,బయలు నాటకాలంటే అమితమైన ప్రేమ.ఉద్యోగ విధులు నిర్వర్తిస్తూనే బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాల సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే బయలు నాటక ప్రదర్శనలో ముఖానికి రంగు వేసుకుని కాళ్ళకు గజ్జ కట్టి రంగస్థలంలో తనదైన ముద్రవేశారు.వెంకటేశ్వర బయలు నాటకం, బ్రహ్మంగారి జీవిత చరిత్ర బయలు నాటకారులు పలు పాత్రలను పోషించి ప్రేక్షకులను మెప్పించారు.ఇందులో భాగంగా పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,రేగోడ్ ఎస్ఐ పోచయ్య,స్థానిక మండల నాయకులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మున్సిపాలిటీ లో

## అక్రమ నల్లా కనెక్షన్లు గుర్తింపు..

మన సాక్షి గొంతుక /శంషాబాద్





జలమండలి అనుమతి లేకుండా అక్రమంగా తాగునీటి నల్లా కనెక్షన్లు తీసుకున్న ఏడుగురిపై క్రిమినల్ కేసు నమోదు చేయబడింది. జలమండలి ఓ %ఒ%ఎం డివిజన్ నంబర్ -18, శంషాబాద్ సెక్షన్ పరిధిలో కుమ్మరి బస్తీ, యాదవ్ బస్తీ, కప్పుగడ్డ ప్రాంతాల్లో నల్లా కనెక్షన్లు అనుమతిలేకుండా తీసుకున్నట్లు గుర్తించారు.జలమండలి అధికారులు క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా ఈ నల్లా కనెక్షన్లకు సంబంధించిన ధ్రువపత్రాలు చూపించాలని కోరగా, ప్రతి ఇంటిలో ఉన్న రెండు కనెక్షన్లలో ఒక్క దానికి కూడా ధ్రువపత్రాలు లేకపోవడంతో ఈ విషయాన్ని అధికారికంగా నమోదు చేశారు.ఈ అక్రమ చర్యల నేపథ్యంలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీసు స్టేషన్ లో పీడీపీపీఏ చట్టం సెక్షన్ 3, భారతీయ న్యాయసంహిత 326 (ఏ), 303 (2) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అదనంగా, నీటి సరఫరా కోసం ఉపయోగించిన ఎలక్ట్రికల్ మోటార్లు స్వాధీనం చేసుకున్నారు.జలమండలి అనుమతి లేకుండా తాగునీటి నల్లా లేదా సీవరేజ్ పైపులైన్ కనెక్షన్లు తీసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జలమండలి అధికారులు హెచ్చరించారు.అక్రమ నల్లా కనెక్షన్లు లేదా సీవరేజ్ పైపు కనెక్షన్లు ఎక్కడైనాగుర్తించినవారుజలమండలివిజిలెన్స్బృందాన్నిఈఫోన్,నంబర్ల,ద్వారా,సంప్రదించగలరు:,9989998100,9989987135,జలమండ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై %ఒ% సీవరేజ్ బోర్డు

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పాట్ విజిట్

## మిషన్ భగీరథ వాటర్ లీకేజ్ పరిష్కారం

### రాత్రి 8 గంటలకు జరిగిన అనుకోని లీకేజీ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక /షాద్ నగర్ శాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు మిషన్ భగీరథ వాటర్ లీకేజీ గురించి ప్రజల నుండి ఫోన్ కాల్ వచ్చింది. కాల్‌లో, మోగిలిగిద్ద మరియు చౌదరిగూడ ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోతున్నట్లు, లీకేజీతో సమస్య తీవ్రత చెందిందని చెప్పబడింది. ఎమ్మెల్యే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, ఫరూక్ నగర్ మండలంలోని కమ్మధనం వద్ద లీకేజీని పరిశీలించారు. లీకేజీ సమస్యతో ఆయా గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోవడం అనేక ప్రజలకు ఇబ్బందులు కలిగించేదిగా మారింది మిషన్ భగీరథ అధికారులను సమస్యను పరిష్కరించేందుకు ఆదేశించిన ఎమ్మెల్యే, ఈఈ నాగేశ్వరరావుతో మాట్లాడి, ఉదయం వరకూ పనులు పూర్తిచేసి నీరు అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హుటాహుటిన స్పందించి సంఘటన స్థలంలో స్వయంగా పనులను ప్రారంభించి, ప్రజలకు నిరాకరించని సేవలందించడంతో గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ చర్యలు ద్వారా, ప్రజలకు నీటి సరఫరా తిరిగి అందించబడింది, మరియు వీర్లపల్లి శంకర్ పరిష్కారానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించారు.

## అక్షర యజ్ఞానికి రూ.25 లక్షల విరాళం

## యుగంధర్ రెడ్డి ఔదార్యం



మన సాక్షి గొంతుక /షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం పెంజర్ల యుగంధర్ రెడ్డి రూ.25 లక్షల విరాళం అందించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన నిరుపేద పిల్లల చదువులకు మరింత మార్గం చూపాలని సంకల్పించి ఈ విరాళాన్ని ఇచ్చారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ విరాళాన్ని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ద్వారా స్వీకరించారు. యుగంధర్ రెడ్డి విలువైన విరాళం ఇచ్చి భవిష్యత్తు తరాలకు సహాయం చేయాలనే దాతృత్వాన్ని చూపించారు.ఈ విరాళం ద్వారా, షాద్ నగర్ లో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి ఊతం లభించనుంది. గతంలో శిథిలమైపోయిన పాత భవనాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతనంగా నిర్మించాలని సంకల్పించారు.యుగంధర్ రెడ్డి ఈ పెద్ద మొత్తంలో విరాళం ఇచ్చి, ఇతర దాతల సంకల్పం కోసం శక్తివంతమైన భాగస్వామ్యం కల్పించారు. ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, దండు శరత్ బాబు, వాసు సోదరులు ఇతర 5 లక్షల చొప్పున విరాళాలు అందజేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ యుగంధర్ రెడ్డి యొక్క ఔదార్యాన్ని ప్రశంసిస్తూ, కళాశాల నిర్మాణానికి అన్ని దాతలు సహకరించారని చెప్పారు. ఈ విరాళం విద్యకు మేలుకలిగించే వారధి కావడం విశేషం.పెంజర్ల గ్రామం సహా ప్రాంతం మొత్తం యుగంధర్ రెడ్డి దాతృత్వానికి అభినందనలు వ్యక్తం చేస్తోంది. అతని ఈ పెద్ద విరాళం ప్రజల మధ్య ఉత్సాహాన్ని కలిగించింది.



## సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు

## కుమార్తె వివాహానికి హాజరైన

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నేతలు

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుక జి.ఎం.ఆర్ ఎరిన కన్వెన్షన్ హాలులో జరిగిందని, రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఆర్. గణేష్ గుప్తా, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఈ వేడుకకు హాజరయ్యారూ,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఇతర ప్రముఖులు నూతన వధూవరులను ఆశీర్వదించి, కొత్త జీవితం ఆనందమయంగా ఉండాలని కోరుకున్నారు.అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.వివాహ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు పాల్గొని వేడుకను మరింత విశిష్టం చేశారు.ఈ కార్యక్రమం సీఎం కుటుంబానికి సంబంధించిన ప్రత్యేక సంఘటనగా మారిందని, అతిథుల మాదిరి వివాహ వేడుకను ఘనంగా నిర్వహించినట్లు సమాచారం.

## మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

## పాలమూరు సమస్యలపై కేంద్రం దృష్టి

మన సాక్షి గొంతుక మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ,పాలమూరు సమస్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో ఉధృతమైన పథకాల అంగీకారం, నీటి పారుదల సమస్యల పరిష్కారం, రైతుల సమస్యలు, ఉపాధి అవకాశాలపై కీలకంగా చర్చించారు.డీకే అరుణ ప్రత్యేకంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులపై కేంద్రం సహకారం కోరారు. రాయలసీమ, పాలమూరు ప్రాంతాల్లో సాగు నీటి అవసరాలను తీర్చడం కోసం ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి కావాలని పిలుపునిచ్చారు.అలాగే, జిల్లాలో విద్య, వైద్య రంగాల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రికి వివరించారు. పాలమూరు అభివృద్ధి కోసం కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు చేయాలని, శాశ్వత సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆమె కోరారు.ఈ ప్రయత్నం జిల్లా ప్రజలకు మేలు చేసేలా మారుతుందని, డీకే అరుణ, సమర్పణపై అన్ని వర్గాల ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.





## నూతన మార్కెట్ కమిటీ

### పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహణ

షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. నూతన చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేసి, ఈ సందర్భంగా రైతుల సమస్యల పరిష్కారానికి తన సేవల్ని అంకితం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, కమిటీలో ఉన్న సభ్యులంతా రైతుల కష్టాలు అర్థం చేసుకుని వారికి సహాయం చేసే విధంగా పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు.చౌలపల్లి ప్రతాప్ రెడ్డి: ఈ సందర్భంగా మాట్లాడుతూ "మంచి కమిటీ సభ్యులను ఎన్నుకోవడం ప్రశంసనీయమని, నూతన పాలకవర్గం రైతుల అభివృద్ధికి దోహదపడాలని ఆశిస్తున్నాను."ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ " : "రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం. అభివృద్ధి పనులు వేగవంతం చేస్తూ, వచ్చే ఐదేళ్లలో తెలంగాణ రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తాం."తుమ్మల నాగేశ్వరరావు. మాట్లాడుతూ "రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలతో ముందుకెళ్తుంది. మార్కెట్ కమిటీలు రైతుల పక్షాన నిలబడాలి."ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు కిష్టయ్య, ప్రతాప్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. "రైతుల సంక్షేమమే మన విజయానికి మూలం" అని నేతలు తమ ప్రసంగాల్లో తెలిపారు.ప్రమాణ స్వీకారోత్సవం రైతుల సమస్యలపై చర్చలు, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగిందని నిర్వాహకులు తెలిపారు.



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు

## చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న



మన సాక్షి గొంతుక /జనగామ నియోజకవర్గం గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని, అది జనగామ డిసిసి అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తోనే సాధ్యమని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణం ,అంగన్వాడి భవన నిర్మాణం, గ్రామపంచాయతీ భవన నిర్మాణం, ఫారం పాండ్ , మట్టి కట్టలు, క్యాటెల్ షెడ్, వ్యవసాయ చెరువు పనులు, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృషి చేశారని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయిందని అన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు నిర్మిస్తామని చెప్పి నిర్మించలేకపోయిందని అన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి తోనే జనగామ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరంలోపే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఇది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు. ఎన్నికలలో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాలను తెలంగాణలో అమలు చేసిందని ,ప్రతి పేదవారికి ఈ పథకాలు అందుతున్నాయని అన్నారు.

# తొర్రూర్ పట్టణ రక్షణ లోకల్

# ఆటో యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక...



### అధ్యక్షులుగా మంగళపల్లి ప్రసాద్ కార్యదర్శిగా గుండాల రంజిత్ నియామకం...



మన సాక్షి గొంతుక/ తొర్రూర్ నవంబర్ 27 తొర్రూర్ పట్టణ కేంద్రంలో నేడు జరిగిన రక్షణ లోకల్ ఆటో యూనియన్ సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ యొక్క ఆటో యూనియన్ అధ్యక్షులుగా మంగళపల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా గుండాల రంజిత్ ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి నరేష్ కోశాధికారిగా వేల్పుల వెంకన్న మరియు తదితర కమిటీనీ మెజారిటీ కమిటీ సభ్యుల ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో యువ నాయకులు మంగళపల్లి యాకయ్య గార యాకయ్య గుండాల వెంకన్న గార వెంకన్న చిలుక మల్లేష్ గూడెల్లి దయాకర్ బందు వెంకటేష్ గద్దల సతీష్ తదితరులు పాల్గొన్నారు

# గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న

# ప్రజాభవన్ ముట్టడి జయప్రదం చేయండి.....

జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య...

జీఎంపీఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ జి శ్రీనివాస్ కు వినతి...



మన సాక్షి గొంతుక/ తొర్రూర్ నవంబర్ 27.

గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని గొర్ల పెంపకం దారులు, గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కమిటీ అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ జి శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న తహసిల్దార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హామీ ఇచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ముందుచూపుగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలకు నట్టల మందులు, వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమలు ఆధార పడాల్సి వస్తుందని.. దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని... కుక్కల బెడదతో గొల్ల కురుమలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుక్కలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వమే ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, పెద్దబోయిన శ్రీను, కావటి అరవింద్, బి.మురళి, తదితరులు పాల్గొన్నారు.